అధికారులతో మాట్లాడుతున్న ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి

■ ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగురూరల్, ఏప్రిల్ 25 : రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జయచంద్రతో కలిసి వ్యవసాయరంగంపై ఆ శాఖ విస్తీర్ణ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రైతులకు పంటల పరంగా వచ్చే సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సమస్య తీవ్రతను బట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. క్లస్టర్ వారీగా ఉండే వ్యవసాయ అధికారులు స్థానిక ఫర్టిలైజర్ దుకాణాల్లో ఉండే స్టాక్‌పై దృష్టి పెట్టాలన్నారు. మందులు కొనుగోలు చేసిన తర్వాత రైతులకు తప్పని సరిగా రశీదు ఇవ్వాలన్నారు. పీఎం కిసాన్ ఈకేవైసీలో సమస్యల రాకుండా చూడాలని, రైతుల భూముల సర్వే నంబర్ ఆధారంగా పంటల వారీగా క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అనంతరం ఈపాస్ ఏఈవో లాగిన్ ఏ విధంగా పని చేస్తుందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని దుబాసి చంద్ర మౌళి ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ సందర్శించారు. స్టాక్ వివరాలు, రశీదులు పరిశీలించడంతో పాటు ఈ పాస్ యంత్రాల పనితీరును షాపు యజమానిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏడీ కే శ్రీపాల్, ఏటూరునాగారం ఏడీ ఎథర్, వ్యవసాయ అధికారి సంతోష్, విస్తీరణాధికారులు పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరు మృతి

ములుగు రూరల్, ఏప్రిల్ 25 : ఉరి వేసుకొని ఒకరు మృతి చెందిన ఘటన బండారుపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్ కథనం మేరకు గ్రామానికి చెందిన తుంతుర్తి రవి (40) రెండేళ్ల క్రితం సాదు స్వామి అనే వ్యక్తి వద్ద రూ. 10 వేలు అప్పు తీసుకున్నాడు. డబ్బుల విషయమై పలుమార్లు అడిగిన స్వామి గురువారం ఇంటికి వెళ్లి మందలించడంతో పాటు ఇంటికి తాళం వేశాడు. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన రవి ఇంటి వెనుక నుంచి వెళ్లి ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు రవి మృతికి కారకులైన స్వామి, తిరుపతి, అనితపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం (నూగూరు), ఏప్రిల్ 25: అసాంఘిక శక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ బండారు కుమార్ అన్నారు. గురువారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమం లో ఎస్సై కొప్పుల తిరుపతిరావు, సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు గాయాలు

ఏటూరునాగారం, ఏప్రిల్ 25 : మండలంలోని శివ్వాపూర్‌లో ఉపాధి హామీ కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ టైరు ఊడిపోవడంతో కూలీలకు గాయాలయ్యాయి. పిట్టతోగు చెరువులో పూడిక తీత పనులకు వెళ్లి తిరిగి ట్రాక్టర్‌లో ఇంటికి వస్తుండగా టైరు ఊడిపోయింది. డేగల పద్మ, కారం లక్ష్మికి తీవ్ర గాయాలు కావడంతో ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు, అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

ఇండ్లు అమ్మితే కఠిన చర్యలు

■ డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం
■ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

కృష్ణకాలనీ, ఏప్రిల్ 25 : పేదలకు ప్రభుత్వం ఇచ్చిన రెండు పడక గదుల ఇండ్లను అమ్ముకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. తాగు నీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా మున్సిపల్ పరిధి 11వ వార్డు వేశాలపల్లిలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కాలనీలో ఏర్పాటు చేసిన మంచినీటి సంపును పరిశీలించి, నిల్వ నీటి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలోని నాల్గో అంతస్తు పైకి ఎక్కి వాటర్ ట్యాంకులను పరిశీలించారు. మంచినీటి సరఫరాపై ప్రజలతో కలెక్టర్ ముఖాముఖి అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్లు అమ్ముకోవద్దని, సగటున ఒక కుటుంబం అద్దె ఇంట్లో ఉంటే కనీసం రూ .2 వేల నుంచి రూ.3 వేలు అద్దె చెల్లించాల్సి వస్తుందన్నారు. సంవత్సరానికి సుమారు రూ.30 వేలు అవుతుందని, అద్దె కట్టలేని నిరుపేదలను గుర్తించి ఇండ్లు కేటాయించామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలే కానీ, అమ్ముకోవడం సరికాదన్నారు. ఎవరైన ఇండ్లు అమ్మినా, కిరాయికి ఇచ్చినా కాలనీ కమిటీ స్థానిక మున్సిపల్ అధికారులకు తెలియజేయాలన్నారు. ప్లంబర్, వాటర్ మెన్, ఇతరత్రా అవసరాల కోసం రిత్యా నగదు అవసరం అవుతుందని, లబ్ధిదారులు ప్రతి నెలా కాలనీ నిర్వహణకు కొంత నగదు జమ చేసుకోవాలని సూచించారు. డ్రైనేజీతో పాటు కాలనీ చుట్టూ ప్రహరీ నిర్మాణం, విద్యుత్ సరఫరాకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కలెక్టర్‌ను కోరారు. దీంతో స్పందించిన ఆయన విడుతల వారీగా సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఏఈ రోజారాణి ఉన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

వేటగాళ్లపై డేగకన్ను

■ అటవీ జంతువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు
■ కాటారం డీఎస్పీ

కాటారం, ఏప్రిల్ 25 : తూర్పు డివిజన్ అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడుతున్న సంఘటనలు తరచుగా జరుగుతున్న నేపథ్యంలో వేటగాళ్లను నియంత్రించేందుకు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఉచ్చులు, విద్యుత్ తీగలు అమర్చడాన్ని అరికట్టేందుకు గురువారం అటవీ, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వన్యప్రాణుల మాంసాన్ని విక్రయించే మాఫియాను గుర్తించి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు శాఖల సమన్వయంతో ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటూ మూగ జీవాలను రక్షించాలన్నారు. గ్రామాల సరిహద్దులు, పంట పొలాల్లో ఉచ్చులు, కరెంటు ట్రాప్స్ వేయడం వల్ల ఆవులు, గేదెలు, రైతులు, రైతు కూలీలు కూడా ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని వీటిని ఖచ్చితంగా నివారించాలన్నారు. గ్రామాల వారీగా వేటగాళ్లను గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు ప్రవర్తన మార్చుకోకుంటే జైలుకు పంపిస్తామని, అయినా మారకపోతే పీడీ యాక్టు ప్రయోగిస్తామని తెలిపారు. గ్రామాల వారీగా పోలీస్, ఫారెస్టు, విద్యుత్ శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గ్రౌండ్ లెవల్‌లో సమాచారం తీసుకోవాలన్నారు. సమావేశంలో మహదేవపూర్ సీఐ రాజేశ్వర్‌రావు, కొయ్యూరు, కాటారం ఎఫ్ఆర్‌వో ఎన్ కిరణ్‌కుమార్, ఎస్సైలు అభినవ్, హరి శేఖర్, నరేశ్, మహేందర్‌కుమార్, భవానీ సేన్, తమాషా రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, రాజు, ఫారెస్టు డీఆర్‌వోలు, ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

కాంగ్రెస్‌ను ఓడిస్తేనే తెలంగాణకు భవిష్యత్

■ మేడిగడ్డ, శ్వేతపత్రం పేరుతో డ్రామాలు
■ ఆగస్టు నాటికి రేవంత్‌రెడ్డి సీఎంగా ఉంటారా?
■ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షుడు కాంతారావు

ఏటూరునాగారం, ఏప్రిల్ 25 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే తెలంగాణకు భవిష్యత్ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు అన్నారు. స్థానిక బీఆర్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం గందరగోళంలో ఉందని, ఆగస్టు 15 నాటిని రాజకీయ సునామీ ఏర్పడుతుందన్నారు. ప్రజల్లో నమ్మకం పోయినందునే ఒట్టేసి చెప్పుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, అసలు ఆగస్టు 15 నాటికి సీఎంగా రేవంత్‌రెడ్డి ఉంటారా అని ప్రశ్నించారు. అమలు కాని 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. దమ్ముంటే మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలని, రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 30వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి సిద్ధం చేస్తే వాటిని ఇచ్చి తామే చేశామని చెప్పడం సిగ్గుచేటన్నారు. మేడిగడ్డ, శ్వేతపత్రం పేరుతో డ్రామాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నాలుగు లక్షల మందికి పోడు పట్టాలు ఇచ్చి రైతు బంధు కూడా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణ గళం ఉంటుందన్నారు. బీజేపీ ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిందని, పదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. కార్పొరేట్ కంపెనీలు హైదరాబాద్ నుంచి తరలిపోతున్నాయని, ఉద్యోగాలు కొరత ఏర్పడుతుందన్నారు. ములుగు జడ్పీచైర్ పర్సన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. దళిత బంధు కింద రూ. 12లక్షల ఇస్తామని చెప్పి దాట వేశారన్నారు. ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్‌ను ప్రకటించి ఉత్తర్వులు జారీ చేసి నాలుగు నెలలు గడుస్తున్నా అమలు చేసే దిక్కు లేకుండా పోయిందన్నారు. కవితను ఎంపీగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో ఎంపీపీ అంతటి విజయ, పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేశ్, కుమ్మరి చంద్రబాబు, మాదిరి రామయ్య, బట్టు రమేశ్, కొండాయి చిన్ని, వావిలాల రాంబాబు, ఆలం సంతోశ్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న రేగ కాంతారావు

ఆదమరిస్తే అంతే సంగతి

■ రోడ్డు పక్కన ప్రమాదకరంగా జెన్‌కో గేట్ వాల్వ్, చాంబర్

మహదేవపూర్, ఏప్రిల్ 25 : మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న భూపాలపల్లి జెన్‌కో పైప్ లైన్‌కు సంబంధించిన గేట్ వాల్వ్ చుట్టూ రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో పాటు అక్కడే నిర్మించిన చాంబర్‌పై వేసిన సిమెంట్ దిమ్మెలు ధ్వంసమయ్యాయి. దీంతో అటుగా వెళ్లే వాహన చోదకులు, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు ప్రమాద నివారణ చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఇదే గేట్ వాల్వ్‌ను ఇటీవల గుర్తు తెలియని లారీ వేగంగా ఢీకొట్టడంతో విరిగి పోయి పైప్‌లైన్ నుంచి నీరు ఎగిసిపడి పరిసరాలు జలమయమైన విషయం తెలిసిందే. చుట్టూ రక్షణ వలయం లేని గేట్ వాల్వ్, ప్రమాదకరంగా ఉన్న చాంబర్‌తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ఈ విషయమై జెన్‌కో ఏఈ అనిల్‌బాబును వివరణ కోరగా రక్షణ వలయ నిర్మాణం, చాంబర్ మరమ్మతు కోసం ఉన్నాతాధికారులకు నివేదించామని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు.

రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్న జెన్‌కో పైప్‌లైన్ గేట్ వాల్వ్, చాంబర్

అంగన్‌వాడీల్లో ఘనంగా ఈసీసీ డే

మహదేవపూర్/గణపురం, ఏప్రిల్ 25 : మహదేవపూర్ మండల కేంద్రంలోని 5వ, గణపురం మండలంలోని మాధవరావుపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం ఈసీసీ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల ప్రతిభకు సంబంధించిన కార్డులను అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు సత్యవతి, ఆకుల దివ్య, బ్రాహ్మణపల్లి సబ్ సెంటర్ డాక్టర్ ప్రమీల, ఏఎన్ఎం హేమలత, ఆశ వర్కర్ మమత తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ శాతం పెంచేలా కృషి చేయాలి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 25 : గ్రామాల్లో పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్‌వీర్‌చంద్ అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం గొర్లవీడు, కమలాపురం, ఆజంనగర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం కృష్ణకాలనీలోని అంబేద్కర్ స్టేడియంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా, ఎస్పీ కిరణ్‌ఖరేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీడ ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు అమర్చాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఆమెకు వివరించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి సంజీవరావు, ఆర్డీ వో మంగీలాల్, డీఎస్పీ సంపత్‌రావు ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న పరిశీలకురాలు స్వాగత్

చలివేంద్రం ఏర్పాటు

ఏటూరునాగారం, ఏప్రిల్ 25 : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో చలివేంద్రాన్ని గురువారం రిటైర్డ్ టీచర్ చల్లగురుగుల చలపతి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రం నిర్వహణకు ప్రతి రోజూ నీటిని సమకూర్చుతున్నట్లు చెప్పారు. ఈనెల 29న నిర్వహించే ఆలయ వార్షికోత్సవ వేడుకలకు రూ.10వేలు విరాళం ఇవ్వగా ఆలయ కమిటీ చలపతిని సన్మానించింది. ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీశ్, సహాయ కార్యదర్శి గంజి రమేశ్ పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లాలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 25: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలంలో గురువారం అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు జిల్లా వాతావరణ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల 44.4, మల్హర్‌రావు 44 , గణపురం 43.7, మహదేవపూర్ 43.3, కాటారం 43.1, మహాముత్తారం 43.1, టేకుమట్ల 42.7, మొగుళ్లపల్లి 42.3, పలిమెల 42.2, భూపాలపల్లి మండలంలో 41.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వివరించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు.

భూపాలపల్లి రూరల్ : ర్యాలీ తీస్తున్న సిబ్బంది

ములుగు రూరల్ : ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

■ ప్రతిజ్ఞ చేసి.. ర్యాలీలు నిర్వహించిన వైద్య సిబ్బంది
■ దోమల నివారణపై అవగాహన

భూపాలపల్లి రూరల్/మహదేవపూర్/కాటారం/గణపురం/టేకుమట్ల/ములుగు రూరల్/వెంకటాపూర్, ఏప్రిల్ 25 : భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆస్పత్రులు, పీహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేసి, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలని, సెప్టిక్ ట్యాంకుల గాలి గొట్టాలకు నైలాన్ జాలీని కట్టాలని, ఇంటి కిటికీలు, గుమ్మాలకు జాలి, మెష్ డోర్లను అమర్చాలని సూచించారు. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోధకాలు వ్యాధులు వస్తాయన్నారు. గతేడాది భూపాలపల్లి జిల్లాలో ఆరు మలేరియా కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 3 నమోదైనట్లు మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రితో పాటు మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి, కాటారం, గణపురం మండలం చెల్పూర్, టేకుమట్ల మండలం వెలిశాల, ములుగు జిల్లా వెంకటాపూర్ పీహెచ్‌సీల వైద్యాధికారులు రామారావు, మౌనిక, స్వాతి, ఆశాజ్యోతి సీహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించి దోమల నివారణపై అవగాహన కల్పించారు. కాగా, ములుగు మండలం మల్లంపల్లిలో నిర్వహించిన ర్యాలీని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య ప్రారంభించారు. వైద్యాధికారులు ప్రసాద్, రంజిత్, శ్రావణ్, సిబ్బంది దుర్గారావు, తిరుపతయ్య, సంపత్‌రావు, భాస్కర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కౌలు వేలం

వెంకటాపూర్, ఏప్రిల్ 25 : రామప్ప ఆలయ భూములు వానకాలం పంటకు కౌలు వేలం 26న నిర్వహించనున్నట్లు ఈవో బిల్లా శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గోవిందరావుపేట పరిధిలోని 10.14 ఎకరాలకు రూ.50 వేలు, వెంకటాపూర్‌లో 2.2 ఎకరాలకు రూ. 20 వేలు, రామంజాపూర్ గ్రామంలోని 9.9 ఎకరాలకు రూ.40 వేలు, బుద్దారంలోని 27 గుంటలకు రూ.5 వేలు, రామాంజాపూర్‌లోని 1.37 ఎకరాలకు రూ. 5 వేలు, పాలంపేటలోని 3.20 ఎకరాలకు రూ.30 వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 25 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చి లో వేసవి దృష్ట్యా క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో వెకేషన్ బైబిల్ స్కూల్‌ను గురువారం ఏర్పాటు చేశారు. వారం రోజు లపాటు పిల్లలకు విద్యతోపాటు భక్తి, సామాజిక బాధ్యతలు నేర్పించనున్నా రు. ఈ వేసవి శిక్షణ ముగిసేంత వరకు 150 మంది విద్యార్థులకు భూపాలప లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్ రెడ్డి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చర్చి గురువు కనకరత్నం, బీఆర్ఎస్ 27వ వార్డు అధ్యక్షుడు కే శేఖర్, సంకీర్తన, క్రైస్తవ సంఘం సెక్రటరీ డీ మొగిలి, యూత్ సెక్రటరీ జీ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న క్రైస్తవులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

బిజినెస్ ఆఫర్

★స్ట్రీపు అవకాశం తక్కువ పెట్టుబడితో 25 రకాల వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు షాపుని మీ ఏరియాలో స్థాపించి నెలకు 30 వేలు ఆపైన ఆదాయం పొందండి. సెల్: 8143909459.

NTW-323248

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

మైనర్లకు మద్యం విక్రయాలు

■ ద్విచక్ర వాహనాలపై తరలింపు
■ పట్టించుకోని అధికారులు

ములుగు రూరల్, ఏప్రిల్ 25 : ములుగు జిల్లా కేంద్రంలోని వైన్స్ షాపు యజమానులు మైనర్లకు మద్యం విక్రయిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన యువకులకు మాత్రమే మద్యం విక్రయించాలని, మైనర్లకు విక్రయిస్తే చర్యలుంటాయన్న ఎక్సైజ్, పోలీస్ శాఖ నిబంధనలున్నప్పటికీ వాటిని పట్టించుకోవడం లేదు. మైనర్లకు మద్యాన్ని విక్రయిస్తూ ధనార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఇద్దరు మైనర్లు బుధవారం మూడు కేసుల బీర్లను స్కూటీపై తీసుకెళ్తుడం ఇందుకు నిదర్శనంగా నిలిచింది. సదరు బాలురు మద్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ జగ్గన్నపేట వైపు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల కోడ్ అమలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు అంటీ ముట్టనట్లు వ్యవహరించడంతో మద్యం వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా బెల్ట్ షాపులను కట్టడి చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో బెల్ట్ దందా కూడా జోరుగా సాగుతున్నది.

స్కూటీపై బీర్ల పెట్టెలను తీసుకెళ్తున్న మైనర్లు

ఉపాధి కూలీలో ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్పీ సీఈవో విజయలక్ష్మి

ఓటు హక్కు అందరి బాధ్యత

చిట్యాల, ఏప్రిల్ 25 : రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జడ్పీ సీఈవో విజయలక్ష్మి అన్నారు. మండలంలోని నైన్‌పాక పెద్ద చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం సందర్శించారు. అనంతరం కూలీలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ శాతం పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే ఉపాధి హామీ పనులను ఉదయాన్నే ప్రారంభించి ఎండ తీవ్రత పెరగకముందే ముగించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీలను సందర్శించి మొక్కలు ఎండిపోకుండా నీరు పెట్టాలన్నారు. ఆమె వెంట పీఆర్ డీఈ రవికుమార్, ఏపీవో అలీమ్ పాషా, జీపీ కార్యదర్శి విష్ణు తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో

వెంకటాపురం (నూగూరు)/వాజేడు, ఏప్రిల్ 25 : వెంకటాపురం, వాజేడు మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం వెంకటాపురం ఎంపీడీవో, వాజేడు తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులతో సమావేశమయ్యారు. ఓటరు జాబితా, ఏఎంఎఫ్, పోలింగ్ కేంద్రాలపై సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్లు వీరభద్రప్రసాద్, శ్రీనివాస్, ఎంపీడీవో విజయ, ఎంపీవో శ్రీకాంత్ నాయుడు తదితరులున్నారు.

వెంకటాపూర్ కార్యదర్శి సస్పెన్షన్

వెంకటాపూర్, ఏప్రిల్ 25 : మండలకేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి దామోదర్‌ను గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠి సస్పెండ్ చేశారు. నీటి సరఫరాలో ఆలసత్వం ప్రదర్శించడంతో పాటు, అనుమతి లేని కనెక్షన్ల తొలగింలో నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేసినట్లు ఎంపీవో శ్రీనివాస్ తెలిపారు. ఎంపీడీవో సెలవులో ఉండటంతో సస్పెండ్ ఆర్డర్‌ను కార్యదర్శికి అందజేయలేదని, శుక్రవారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

స్వాధీనం చేసుకున్న బెల్లం పానకం డ్రమ్ములు

ఎక్సైజ్ దాడులు.. ఆరుగురు అరెస్టు

మంగపేట, ఏప్రిల్ 25 : మండలంలోని కమలాపురం, తిమ్మంపేట, మల్లూరు గ్రామాల్లో గురువారం ఎక్సైజ్, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడులు చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. పలువురి నివాసాల్లో తనిఖీలు చేసిన అధికారులు 25 లీటర్ల నాటుసార